RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 32 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 25 శుక్రవారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానం



హైదరాబాద్ / నగరనిజం : ఇండియా జస్టిస్ రిపోర్ట్ – 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పోలీసు అధికారులను అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రిని కలిసి ఇండియా జస్టిస్ రిపోర్ట్‌లోని అంశాలను వివరించారు.

## జమ్ము కశ్మీర్ పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం



హైదరాబాద్ / నగరనిజం : జమ్ము కశ్మీర్ పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి పలువురు మంత్రివర్గ సహచరులతో నిర్వహించిన సమావేశం ఉగ్రవాదుల దాడులను ఖండించింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దామోదర రాజనర్సింహ , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ధనసరి అనసూయ సీతక్క , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు ఇతర ప్రతినిధులతో జరిగిన సమావేశం ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## పసుమాములలో గ్రామంలో కాశ్మీర్ పహల్గాం దాడి ఘటనపై బైక్ ర్యాలీ



అబ్దుల్లాపూర్‌మెట్టు / నగరనిజం :కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద టూరిస్టులపై పాషవిక జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని పసుమాముల గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. దేశ భద్రతను కాపాడుతూ ప్రాణాలు అర్పించిన జవాన్లకు గౌరవ సూచకంగా ఈ ర్యాలీ చేపట్టారు. గ్రామం నలుమూలల నుంచీ పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని దేశభక్తిని చాటారు.బైక్ ర్యాలీ గ్రామంలోని ప్రధాన వీధులలో కొనసాగింది. యువకులు జాతీయ జెండాలతో, దేశభక్తి నినాదాలతో ఊరంతా మార్మోగించారు. అనంతరం గ్రామ సెంటరులో సద్వినియోగ సభ నిర్వహించారు. సభలో జవాన్ల సాహసాన్ని స్మరించుకుంటూ మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ "దేశానికి సేవ చేయడమే మాకు గర్వకారణం. దేశాన్ని కాపాడుతున్న జవాన్లకు మా వందనం. పహల్గం దాడి వెనుక ఉన్న ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశ భద్రతకు ఎప్పటికీ మద్దతుగా నిలుస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సంతోష్ రెడ్డి, చెట్టి గణేష్ గౌడ్, ఏల మధుసూదన్, ఎరుకలి మచ్చేందర్ గౌడ్, వడ్డేపల్లి లింగస్వామి గౌడ్, చెవుల మహేష్, కాటం లక్ష్మణ్, కేశి సాయికృష్ణ గౌడ్, గ్రామ యువకులు, స్థానిక పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు మండల పరిధిలోని బాచుపల్లి గ్రామానికి వన్నె తెచ్చిన విద్యార్థిని తేజస్విని

- ప్రతిభ అవార్డు అందజేసిన మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్



కందుకూరు,ఏప్రిల్,24 (నగరనిజం) :కందుకూరు మండల పరిధిలోని బాచుపల్లి గ్రామానికి వన్నె తెచ్చిన విద్యార్థిని తేజస్వినిప్రతిభ అవార్డును మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ చేతుల మీదుగా గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో కలసి మాట్లాడుతూ,తమగ్రామానికి చెందిన పోల తేజస్విని ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో నేదునూరు మోడల్ కాలేజీలో ఎంపిసి గ్రూపులో 1000/954 మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా నిలిచిన సందర్భంగా విద్యార్థికి ప్రతిభ అవార్డు10వేల రూపాయలు అందించి శాల్వతో ఘనంగా సత్కరించారు.ఇలాగే పై చదువులు చదువుకొని గ్రామానికి మీ తల్లి,తండ్రులకు మంచి పేరు,కీర్తి ప్రతిష్టలు తేవాలని ఆయన సూచించారు.అదే విధంగా గ్రామంలోని విద్యార్థులు చదువులో పోటీ పడి ఇష్టంతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అని ఆయన అభిలాశించారు.మోడల్ కళాశాల ప్రిన్సిపాల్,ఆధ్యపక బృందానికి ప్రత్యేకంగా కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబెర్ కొంతం అంజిరెడ్డి,బాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఉద్యమకారుడు కొంతం లింగారెడ్డి,కపాటి అంజిరెడ్డి,నగేష్ గౌడ్, మోడల్ స్కూల్ టీచర్ హరీష్ గౌడ్ పెంటయ్య,తేజస్విని పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చేగుర్ రేషన్ డీలర్ ఎం.శ్రీనివాస్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 24 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి చెందిన శ్రీ: శే మొగిలిగిద్ద సురేందర్ గౌడ్, కుమారుడు షాద్నగర్ కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో మొగిలిగిద్ద నాగేష్ గౌడ్ రమణి వివాహ వేడుకలకు హాజరైన కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చేగుర్ రేషన్ డీలర్ ఎం శ్రీనివాస్ గౌడ్, బంటారం కృష్ణయ్య గౌడ్, జంగిల్ కుమార, అన్నారం నరసింహ గౌడ్, ఏం నిరంజన్ గౌడ్, మొగిలిగిద్ద జగన్ గౌడ్, కొందరు రాజు గౌడ్, ఎస్ శ్రీశైలం గౌడ్, బొడ్డు నరసింహ గౌడ్, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, మొగిలిగిద్ద మహేందర్ గౌడ్, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పహల్గామ్ ఉగ్రదాడి ప్రభుత్వం నిఘా వైఫల్యమే: మహ్మద్ అజారుద్దీన్ క్వాద్రీ



హైదరాబాద్/నగర నిజం :పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై హెచ్.ఎన్. న్యూస్ చైర్మన్, బహదుపురా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మహ్మద్ అజారుద్దీన్ క్వాద్రీ తీవ్రంగా స్పందించారు. ఈ దాడిని నిఘా వ్యవస్థ వైఫల్యంగా అభివర్ణించారు.ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన ఆయన, నరేంద్ర మోడీ ప్రభుత్వం తన ఉగ్రవాద నిరోధక విధానాన్ని పునఃపరిశీలించాలని సూచించారు. పొరుగు దేశానికి చెందిన ఉగ్రవాదులు పౌరులను, పర్యాటకులను లక్ష్యంగా చేసుకున్న నేపథ్యంలో ఈ దాడి ఉరి, పుల్వామా ఘటనల కంటే ఘోరమైందని వ్యాఖ్యానించారు.ఈ సంఘటనకు బాధ్యత వహించాల్సిన అవసరం మోడీ ప్రభుత్వంపై ఉందని క్వాద్రీ అన్నారు. "పహల్గామ్‌లో ఉగ్రవాదులు అమాయక పౌరులను వారి మతాన్ని అడిగి హత్య చేశారు"ని పేర్కొన్నారు.ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబాలకు తమ పూర్తి సంఘీభావం తెలియజేస్తున్నామని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని చెప్పారు.

## కొనుగోలు జాడే లేదు..



చౌడాపూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 24(నగర నిజం): చౌడాపూర్ మండల కేంద్రంలో ఇప్పటివరకు ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు..రైతులు యాసంగిలో బోర్ల కింద వరిపంట సాగు చేశారు. ప్రస్తుతం పంట చేతికొచ్చి కల్లాల్లో ధాన్యం ఆరబెట్టిన కొనుగోలు చేసేవారు లేక రైతులు అవస్థలు పడుతున్నారు.యాసంగిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతున్నా..ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోకపోడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.కల్లాల్లో ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు ధాన్యం కొనుగోలుకు ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వం త్వరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి.ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

## షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డికి స్వాగతం పలికిన బార్ అసోసియేషన్



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 24 నగర నిజం షాద్ నగర్ సీనియర్ సివిల్ కోర్టులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి. గురువారం షాద్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తి స్వాతి రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందనీ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గా వేణుగోపాల్ నర్వ, వైస్ ప్రెసిడెంట్ చిపిరి చంద్ర శేఖర్ యాదవ్, జనరల్ సెక్రటరీ గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ అంతరం నర్సింలు,లైబ్రేరియన్ సెక్రటరీ బొమ్మగాల రమేష్ గారు, కోశాధికారి లింగం గౌడ్, సెక్రటరీ జయమ్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ రహీమ్ ఉద్దీన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ 1.పబ్బే శ్రీశైలం, రెవెల్లి విజయ్ కుమార్ గౌడ్,విజయ్ భాస్కర్, బేరీ శ్రీనివాస్, పత్లవత్ రూప సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## యూసుఫ్ పూర్‌లో ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు







( నగర నిజం )24 ఏప్రిల్ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని యూసుఫ్ పూర్ గ్రామ వాసులైన మాలి పట్లోళ్ల భాస్కర్ రెడ్డి, మాలి పట్లోళ్ల నర్సింహారెడ్డి, మాలి పట్లోళ్ల సంగారెడ్డి వారి సొంత పొలంలో నూతనంగా నిర్మించిన భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠపాన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీచ్ కుందకు ఆశ్రమానికి చెందిన సోమలింగ శివాచార్యస్వామి, ధనసిరి ఆశ్రమ వీరేశ్వర శివచార్య స్వామిజీ, సద్గురు బండయప్ప స్వామిలు ముఖ్యఅతిధితులుగా హాజరయ్యారు.. కుటుంబ సభ్యులు, భక్తులు మరియు గ్రామస్థుల నడుమ పండితుల వేదమంత్రాలతో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి, నంది, గణపతి, సుబ్రమణ్య స్వామి విగ్రహాలతో పాటు ధ్వజస్తంభం, శిఖరన్నీ ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

నగరనిజం
అక్షరనిజం నగరనిజం

25 శుక్రవారం,ఏప్రిల్,2025

# శుభకార్యానికి హాజరైన మజి ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

- శేభాకార్యం లో పాల్గొన్న మజి అమ్మెల్యే క్రాంతి కిరణ్
- క్రేంతికిరణ్ ను సన్మానిస్తున్న నిర్వహకులు





(నగర నిజం )24 ఏప్రిల్ నగర నిజం రిపోర్ట్ శ్రీను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ :- మండలం లోని నల్లం పల్లి గ్రామం లో బుధవారం నిర్వహించిన నూతన గృహ ప్రవేశ శుభాకార్యక్రమానికి మజి ఎంఎల్ఏ చంటి క్రాంతి కిరణ్ హాజరయ్యారు. పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు క్రాంతి కిరణ్ ను సాధరంగా ఆహ్వానించి శాలువా పూల మాలతో సన్మానించారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన విందు లో పాల్గొన్నారు. క్రాంతికిరణ్ తో ఫోటోలు దిగడానికి గ్రామానికి చెందిన యువకులు ఆసక్తి చూపారు. త్వరలో బిఆర్ఎస్ పార్టీ లో వందల మందితో చేరిక కార్యక్రమం ఉంటుందని ఎందుకు ఏర్పాట్లు చేయాలని స్థానిక నాయకులకు సూచించారు. కార్యక్రమం లో నిర్వహకులు కులకర్ణి నర్సింహా రావు,శామ్ రావు,హన్మంత్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు విట్టల్,వీరా రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మాణిక్యం, మల్లేశం, శివశంకర్, సుధాకర్ రెడ్డి,అంజి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీగా అవకాశం కల్పించండి

- కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ యాదగిరి గౌడ్ విజ్ఞప్తి



హయత్ నగర్, ఏప్రిల్ 24 (నగర నిజం): భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు బోడ. యాదగిరి గౌడ్ ( లక్ష్మీ ప్రియ యాదగిరి గౌడ్ ) ఆదివారం కేంద్ర మంత్రి గంగపురం కిషన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తాను రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యునిగా రంగారెడ్డి జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ పార్టీపరంగా ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన పార్టీ శ్రేణులను సమాయత్తం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా తన సేవలను గుర్తించి రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ జనరల్ సెక్రటరీగా తనకు అవకాశం కల్పిస్తే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడమే కాకుండా, రంగారెడ్డి జిల్లాలో పార్టీ నాయకులను శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని కేంద్రమంత్రి కి లక్ష్మీ ప్రియ యాదగిరి గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# వెంకటాయపల్లి,గద్దెగూడెం విద్యార్థులకు ఉచిత కరాటే క్లాసులు

- ప్రముఖ సామాజికవేత్త రామాంజనేయులు చేతుల మీదుగా ఉచిత కరాటే పోస్టర్ ఆవిష్కరణ



ఏప్రిల్ 24,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన సక్కరి రామాంజనేయులు గత కొంత కాలంగా ఎస్ఆర్ఎస్ యువసేన ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు.దీనిలో భాగంగా ఈ వేసవి సెలవులలో వెంకటాయపల్లి,గద్దెగూడెం గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా కరాటే క్లాసులు నిర్వహిస్తున్నారు.ఉచిత కరాటే క్లాసులకు సంబంధించిన పోస్టర్ల ను గురువారం రోజు వెంకటాయపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో రామాంజనేయులు మరియు గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.

# గోడౌన్‌లను అకస్మికంగా పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం: ఏప్రిల్ 24, ( నగర నిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం,మధిర మండలం దెందుకూరు గ్రామంలోని గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి సందర్శించారు.గోదాముల్లో ఉన్న సన్న బియ్యం నిల్వలను ఆయన పరిశీలించారు.గోడౌన్ ల సామర్థ్యం తో పాటు ఎంతమంది హమాలీలు ఉన్నారు. లాంటి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెజెండ్ల సాయి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌ని సత్కరించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహరావు



**ఖమ్మం: ఏప్రిల్ 24, ( నగర నిజం ప్రతినిధి): ఖమ్మం : మధిర వ్యవసాయ మార్కెట్ గోడౌన్ కి తొలిసారిగా విచ్చేసిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ చంద్రశేఖర్,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెజెండ్ల సాయి కుమార్,షేక్ జానీ భాషా మార్కెట్ డైరెక్టర్ అనుమోలు వెంకటేష్,చోప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు షేక్ ఫారుక్,తదితరులు పాల్గొన్నారు.**

# ముగిసిన ఎంపిఎల్-9 క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు బహుమతులు అందచేసిన ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి



నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలోఎంపిఎల్-9 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి క్రీడాకారులకి బహుమతులను అందచేస్తూ విన్నర్ టీం మామిడిపల్లి కి 30,000 నగదును మరియు రన్నర్ టీం మొదల్లగూడకు 20000 నగదును అందచేశారు.ఈ కార్యక్రమం లో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవీందర్, ఉపసర్పంచ్ లు సత్యనారాయణ, హన్మంత్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ యాదగిరి రెడ్డి,వార్డ్ మెంబెర్స్,రఘుపతి రెడ్డి,వెంకటేష్ రెడ్డి,ప్రభు,బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి,దామోదర్ రెడ్డి,జ్ఞానేశ్వర్, మొయినోదిన్,కుమ్మరి క్రిష్ణయ్య, పురుషోత్తంరెడ్డి,ఆశ్రఫ్,వినోద్,రాంరెడ్డి,శ్రీశ్రీనివాస్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్,క్రిష్ణ రెడ్డి,సి.ప్రభాకర్ రెడ్డి,జగన్ రెడ్డి,మధు,సతిరెడ్డి,రాజు,మనోహర్,శ్రీకాంత్, ఆర్గనైసర్స్ చిట్టీ,చందు,మజీద్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జైళ్లలో సంస్కరణలు,పునరావాస చర్యలు చేపట్టాలి

- కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు జాతీయ కారాగార ఆలోచనాపరుల వేదిక విజ్ఞప్తి




హైదరాబాద్ ఏప్రిల్ 24 (నగర నిజం న్యూస్ ): జైళ్లలో సంస్కరణలు,పునరావాసం చేపట్టాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు జాతీయ కారాగార ఆలోచనాపరుల వేదిక విజ్ఞప్తి చేసింది గురువారం బషీర్ భాగ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చిసిన మెడియా సమావేశం లో ప్రిజన్ వరల్డ్ ఆర్గనైజేషన్ అద్యక్షులు తెలంగాణ జైళ్ల మాజీ డైరెక్టర్ జనరల్ ఐపిఎస్ (రిటైర్డ్) శ్రీ వి.కె.సింగ్ మాట్లాడుతూ జాతీయ కారాగార ఆలోచనాపరుల వేదిక అయిన ప్రిజన్ వరల్డ్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ లో జాతీయ కారాగార మహాసభలు జరిగాయని తెలిపారు.. భారతదేశంలో జైళ్ల సంస్కరణలు, పునరావాసానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు జైలు, కరెక్షనల్ అధికారులు, ప్రస్తుత, రిటైర్డ్ జైళ్ల శాఖల అధిపతులు, సైకో సోషల్ వర్కర్లు, ఎన్జీవోలు, విద్యావేత్తలను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఈ సదస్సు నిర్వహించడా జరిగిందని తెలిపారు.. 60 మందికి పైగా నిపుణుల మద్దతు మరియు చురుకైన భాగస్వామ్యంతో ప్రారంభించబడింది. కాన్ఫరెన్స్ ఈ క్రింది విధంగా ప్రధాన అంశాలను ఇందులో చర్చించడం జరిగినట్లు తెలిపారు.జైళ్ల శాఖలో వివిధ రాష్ట్రాల్లో 30 శాతం నుంచి 50 శాతం వరకు ఉన్న ఖాళీలు భర్తీ చేయాలని,లి జైళ్లలో సంస్కరణలు/పునరావాసం చేపట్టడానికి కరెక్షనల్ సిబ్బంది కొరతను తీర్చాలని,లి జైలు సిబ్బంది మరియు ఖైదీల యొక్క పేలవమైన పని మరియు జీవన పరిస్థితులు మెరుగుపర్చాలని, రద్దీ మరియు పేలవమైన ఆరోగ్య మరియు మానసిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు కల్పించాలని, చొరవ తీసుకోవడానికి జైలు సిబ్బందికి ప్రేరణ లేకపోవడం తో లి జైళ్లలో మహిళలు, పిల్లలు, బయట కుటుంబ సభ్యుల పరిస్థితులు దాయనీయాంగ్ ఉండటం, జైళ్లలో ఖైదీలను నిమగ్నం చేయడానికి సేవలు/ సౌకర్యాలు/ పరిశ్రమలు లేకపోవడం, జైలు సిబ్బందికి సరైన శిక్షణ సౌకర్యాలు లేకపోవడం, విద్య, నైపుణ్య శిక్షణ, నైపుణ్యాభివృద్ధికి అవకాశాలు లేకపోవడం వంటి అంశాలపై చర్చించిఉనట్లు తెలిపారు.జ్ఞాన భాగస్వామ్యంపై ఎక్కువ దృష్టి సారించే సాంప్రదాయ సమావేశాల మాదిరిగా కాకుండా, ఈ సమావేశం దేశవ్యాప్తంగా సంస్కరణ సంస్థలను సంస్కరించడానికి ఖచ్చితమైన కార్యాచరణ పాయింట్లకు ప్రాధాన్యత ఇచ్చింది.ఈ సదస్సుకు జైళ్లు, కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించిన వివిధ రంగాలకు చెందిన 65 మందికి పైగా నిపుణులు హాజరయినట్లు తెలిపారు.

# అవయదానం మహాదానం

- మానవత్వానికి నిజమైన ప్రతిబింబంగా నిలిచిన బండి సుజాత



హైదరాబాద్ ఏప్రిల్ 24 (నగర నిజం న్యూస్ ) ఆమె నిస్వార్థ నిర్ణయం కరుణ మరియు మానవత్వానికి నిజమైన ప్రతిబింబం. ఆమె దాతృత్వం ద్వారా, ఐదు కుటుంబాలకు కొత్త ఆశ మరియు జీవితంలో రెండవ అవకాశం ఇచ్చింది సికింద్రాబాద్‌లోని ఆర్.కె. పురంలోని వివేకానంద కాలనీ నివాసి బండి ప్రదీప్ (పద్మరావు) సతీమణి బండి సుజాత. సుజాత 21 ఏప్రిల్ 2025న తన దేహాన్ని వీడి పరమపదించింది.. ఆమె చివరి దయతో, ఆమె సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో తన ఐదు అవయవాలను దానం చేసి, ఐదుగురికి జీవితాన్ని ఇచ్చింది.




**అవయవ దానం ఎందుకు ముఖ్యమైనది:**

ఒక దాత అవయవ దానం ద్వారా 8 మంది ప్రాణాలను కాపాడవచ్చు మరియు కణజాల దానం ద్వారా 75 కంటే ఎక్కువ జీవితాలను మెరుగుపరచవచ్చు.భారతదేశంలో, దాతల లేకపోవడం మరియు అవగాహన లేకపోవడం వల్ల ప్రతి సంవత్సరం వేలాది మంది అవయవం కోసం ఎదురుచూస్తూ మరణిస్తున్నారు.అవయవ దానం ఒక గొప్ప చర్య, మరియు కుటుంబం నుండి సమ్మతి మరణం తర్వాత కూడా దానిని సాధ్యం చేస్తుంది.వయస్సు లేదా వైద్య చరిత్రతో సంబంధం లేకుండా ఎవరైనా అవయవ దాతగా ఉండటానికి ప్రతిజ్ఞ చేయవచ్చు. అవయవ దానం మతపరమైన మరియు సాంస్కృతిక విలువలను గౌరవిస్తుంది - దాదాపు అన్ని ప్రధాన విశ్వాసాలు దీనిని దాతృత్వం మరియు ప్రేమతో కూడిన చర్యగా సమర్థిస్తాయి.

**మీ అవయవాలను ఎలా ప్రతిజ్ఞ చేయాలి:**

జాతీయ అవయవ కణజాల మార్పిడి సంస్థ యొక్క అధికారిక వెబ్‌సైట్ లో నమోదు చేసుకోండి.దాత కార్డును తీసుకెళ్లి మీ కుటుంబ సభ్యులకు దానం చేయాలనే మీ కోరికను తెలియజేయండి.అవయవ దానం ద్వారా అవగాహనను వ్యాప్తి చేయడం ద్వారా మరియు అవయవ దానం అనే ప్రాణాలను రక్షించే బహుమతిని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఆమె జ్ఞాపకాలను గౌరవిద్దాం.ఆమె నిస్వార్థ నిర్ణయం కరుణ మరియు మానవత్వానికి నిజమైన ప్రతిబింబం. ఆమె దాతృత్వం ద్వారా, ఐదు కుటుంబాలకు కొత్త ఆశ మరియు జీవితంలో రెండవ అవకాశం ఇవ్వడం అయం గొప్పదనం

# తల్లిదండ్రుల కంట కన్నీరు పిల్లలకు శాపమే

- మల్లాపురం లో టాస్కా కు జైకొట్టిన వయోధికులు
- అవగాహన కల్పించిన అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య




యాదగిరిగుట్ట ఏప్రిల్ 24 (నగరనిజం న్యూస్) : స్త్రీ కంట కన్నీరు సమాజానికి ఎంత అనర్థమో... తల్లిదండ్రుల కంట కన్నీరు పిల్లలకు శాపమే అవుతుందని యాదగిరిగుట్ట టాస్కా (తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) మండల అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య ఆవేదన వ్యక్తం చేశారు . వృద్ధుల ఆశీస్సులు, అనుభవం ఉత్తమ జీవిత మార్గానికి దోహద పడుతుందన్నారు. గురువారం మండలంలోని మల్లాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ వయోధికులతో కలిసి టాస్కా ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. సాలూరు స్వామి, పెద్దమ్మల రాములు, కర్రె సత్తయ్య, కె సత్తయ్య, జీ గీరెడ్డి ధర్మారెడ్డి, ఒగ్గు స్వామి, అంకం పెంటయ్య, సుశీల, గౌడ శ్రీశైలం, కె రామచంద్రం, జీ చొక్కారెడ్డి తదితర వయోధికులతో పాటు టాస్కా సభ్యులు డాక్టర్ రాగి సహదేవ్, నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

# జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకుతోట భావి తండా స్కూల్లో బోధిత సైన్ బోర్డ్సఏర్పాటు



యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 24 (నగరనిజం న్యూస్ )భువనగిరి మండలంలో ఆకుతోట భావి తండా స్కూల్లో విద్యార్థులకు టీచర్స్ బోధించటానికి సైన్ బోర్డ్స్ కావాలని అభ్యర్థించగా పేద ఎస్ టి పిల్లలు చదువుకునే అట్టి స్కూలుకు జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు పెద్ద బోర్డ్స్ టూ ఇన్ వన్ చాక్పీస్తో ఒక విభాగము మార్కర్ తో ఇంకో భాగము రాయటానికి అందుబాటులో ఉండే బోర్డ్స్ ఇప్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జనని ఫౌండేషన్ చైర్మన్ పడమటి జగన్మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వేణు మాధవ్, నరేష్ నాయక్, చంద్రశేఖర్, హరి, మాజీ సర్పంచ్ సుధాకర్, హెడ్మాస్టర్ సంజీవరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు, గ్రామస్తులు జనని ఫౌండేషన్ సభ్యులని పేద స్కూల్ కు మీరు సాయం అందించినందుకు అభినందనలు తెలియజేశారు.

# శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌ను సన్మానించిన బ్రాహ్మణ సంఘం



(నగర నిజం )24 ఏప్రిల్ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ దేవాదాయ ధర్మాదాయ శాఖా భద్రకాళి సమేత శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కుల్కర్ణి ప్రభాకర్ రావు(సతీష్ పంతులు) ను తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య అధ్యక్షులు యం.రామేశ్వర శర్మ,తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వాణి దేవులపల్లి,మహిళా తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య కార్యదర్శి గాయత్రీ కుల్కర్ణి,సంగారెడ్డి జిల్లా తెలంగాణ బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య అధ్యక్షుడు రామారావు దేశ్ పాండే, వినోద్ పాటిల్ జిల్లా జనరల్ సెక్రటరీ, కిషన్ రావు భక్షి జిల్లా కోశాధికారి,వెంకట్ రావు దేశ్ పాండే జిల్లా బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య ఉపాధ్యక్షుడు,వంశీ తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య రామచంద్రపురం మండల జయంట్ సెక్రటరీ,సఖరాం జోషి రాయికోడ్ మండల తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య అధ్యక్షుడు,శ్రీనివాస్ జోషి రాయికోడ్,దేవులపల్లి హరికిషన్ తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య యువనాయకులు తదితరులు తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య తరపున ఆలయ చైర్మన్ ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి ప్రశంసించారు. ఈ సన్మానం కార్యక్రమం లో డాక్టర్ నదరి వెంకటేశం, మాదరం నర్సింలు ఉన్నారు..

# రిపోర్టర్ రాజేష్‌ను పరామర్శించిన జర్నలిస్ట్ కమిటీ

- అర్థిక సహాయం అందించిన పవన్ రెడ్డి, అంజయ్య.



ఖమ్మం: ఏప్రిల్ 24, ( నగర నిజం ప్రతినిధి ):కూసుమంచి మండలంలోని జర్నలిస్ట్‌గా పని చేస్తున్న బోడియతండాకు చెందిన భూక్యా రాజేష్ ను కూసుమంచి మండలం జర్నలిస్ట్ కమిటీ బాధ్యులు గురువారం పరామర్శించారు. రాజేష్ ఇటీవలే కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఖమ్మం రూరల్ మండలం అరేకోడుతండాలో విశ్రాంతి తీసుకుంటున్న రాజేష్ ను కూసుమంచి మండలం జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. రోడ్డు ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం వారు అర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా మిత్రులకు కచ్చితంగా అండగా ఉంటామని హామినిచ్చారు. అర్థిక సహాయం అందించిన మిత్రులకు రాజేష్ , వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# జమ్మూకాశ్మీర్ పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల హత్యాకాండకు నిరసనగా ఖమ్మం మహిళలు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన




ఖమ్మం: ఏప్రిల్ 24, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం : కాశ్మీర్ లో జరిగిన దారుణ మారణకాండ కు నిరసనగా జెడ్పీ సెంటర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ర్యాలీతో మహిళలు వారికి ఘన నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం వచ్చిన 60 ఏళ్ల తర్వాత జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపదికన ఉన్న జమ్మూ కాశ్మీర్ ని ఎలివేట్ చేస్తూ వారికి ఎన్నికలు కల్పించి జమ్మూకాశ్మీని పర్యాటక ప్రదేశంగా ప్రకటించిన తర్వాత సుసంపన్నంగా సుఖసంతోషాలతో అక్కడి ప్రజలు చిన్నారులు బడికి వెళుతూ పనులు చేసుకుంటూ ఉన్న క్రమంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు హింసకాండ కు పాల్పడటం చాలా బాధపడటం చాలా బాధాకరమని మా దేశం తిండి తిని , సింధు జలాలను కూడా వారికి ఇచ్చిన పక్షంలో వారి వంకర బుద్ధి మరొకసారి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు . భారతీయ సంతతిని బట్టలు ఊడదీసి హిందువులను ఊచకోత కోసిన ఉదంతం మేము ఎప్పటికీ మరువబోము అని తగిన ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు . 11 ఏళ్ళు ప్రశాంతంగా ఏ బార్డర్ ఏ యుద్ధం లేకుండా ప్రశాంతంగా జరిగేటువంటి ఈ పరిస్థితుల్లో మరొకసారి వారి వంకర బుద్ధికి ప్రక్షాళన త్వరలోనే జరుగుతుంది. ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా మిమ్మల్ని చేర్చి చెండాల వరకు మేము ఈ నిరసన కార్యక్రమాలు చేస్తూ ఉంటాం అని అన్నారు . చనిపోయిన అమరవీరులకు ఘన నివాళు లర్పిస్తూ మహిళలు మందిరము కూడా మీకు సంగతులు ప్రార్థించాలని కోరుకుంటున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నీరుకొండ ఉషారాణి సుష్మా షాలిని శ్రీరామనేని నాగమణి జాలాది స్వరూప , సుందర స్వర్ణ ,ధనలక్ష్మి సుజాత స్వప్న షాహిన్ సుందరి మాధవి తదితర మహిళ నేతలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆసుపత్రిలో పండ్లు పంపిణీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 నగర నిజం : శ్రీ చైతన్య ఎడ్యుకేషన్ ఇన్స్ ట్యూట్ వెస్ట్ జోన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోఇటీవల విడుదల అయిన జేఈఈ మెయిన్స్ ఫలితాలు విడుదల అయిన సందర్భంగా ఆల్ ఇండియా లెవెల్స్ మొదటి ర్యాంక్, ఓపెన్ క్యాటగిరి లో 100 లోపు 10 ర్యాంకులు, 500 లోపు 31 ర్యాంకులు సాధించిన సందర్భంగా వికారాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పలువురికి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య కళాశాల ఏ, జి, ఎం, తాటి రాంబాబు,డీన్ బాలకృష్ణ, వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా శ్రీ చైతన్య కళాశాలలో విద్యాబుద్ధులు నేర్పడం జరుగుతుందని,ఇంటర్ మీడిఎట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు,విద్యార్థిని విద్యార్థుల కుటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలో భాగంగా వికారాబాద్ లో ర్యాలీ నిర్వహించి, పలువురికి స్వీట్స్ పంపిణీ చేసి,ప్రభుత్వ దవాఖాన లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, ఈ ప్రాంతం నుండి ఎంతో మంది విద్యార్థులు శ్రీ చైతన్య విద్యాసంస్థలలో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏరియా ఇంచార్జ్ అశోక్, ఎండి గౌస్ ప్రిన్సిపాల్స్ చంద్ర శేఖర్ రెడ్డి, రాంప్రసాద్,శ్రీధర్,పి ఆర్ ఓ సంతోష్ , నవీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# పహల్గావ్‌లో ఉగ్రవాద దాడిలో అసువులుబాసిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని క్యాండిల్ ర్యాలీ



మహేశ్వరం నియోజకవర్గం, పురం డివిజన్ పరిధిలో వాసవి కాలనీలో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గావ్ వద్ద జరిగిన ఉగ్రవాద దాడిలో అసువులుబాసిన పర్యాటకులకు అశ్రునివాళులర్పిస్తూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన దానిని పిరికి పందల చర్యగా అభివర్ణించారు. నిన్నటి చర్యను ముక్తా కంఠంతో దేశం మొత్తం ఖండిస్తుందన్నారు. భారతదేశంలో విభిన్న మతాలు, కులాలు, భాషల సమూహం ఉన్న కానీ దేశం పైన దాడి జరిగితే దేశం మొత్తం ఏకమై భారత సైన్యానికి నైతిక మద్దతుగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వాసవి కాలనీవాసులు అందరూ పాల్గొన్నారు.

# కాశ్మీర్ ఉగ్రవాదంపై కన్నెర్ర చేసిన శంషాబాద్

- ఉగ్రవాదుల దుశ్చర్యను నిరసిస్తూ శంషాబాద్ లో హిందుత్వ వాదుల భారీ నిరసన ప్రదర్శన
- జాతీయ పతాకాలు, కాషాయం జెండాలు పట్టుకొని వేలాది మందితో క్యాండిల్ ర్యాలీ
- ఉగ్రవాదులతో పాటు పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు
- పార్టీలకు అతీతంగా వేలాదిగా తరలివచ్చి నిరసన ప్రదర్శనలో పాల్గొన్న శంషాబాద్ వాసులు







రాజేంద్రనగర్, ఏప్రిల్ 24(నగరనిజం ప్రతినిధి):కాశ్మీర్ లోని పెహల్గావ్ లో టూరిస్టులపై ఉగ్రవాదుల దుశ్చర్య పై శంషాబాద్ ప్రజానీకం కన్నెర్ర చేసింది. పార్టీలకు అతీతంగా చేపట్టిన నిరసన ప్రదర్శన, క్యాండిల్ ర్యాలీలో వేలాదిమంది హిందుత్వవాదులు , శంషాబాద్ ప్రజానీకం పాల్గొన్నారు. ఉగ్రవాదం నశించాలి.... పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నిరసనకారులు చేసిన నినాదాలతో శంషాబాద్ మారుమోగింది. కాశ్మీర్ లోని పెహల్గావ్ లో టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులకు తెగపడి 30 మంది టూరిస్టులను కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాశ్మీర్ లో ఉగ్రవాదుల ఘటనను నిరసిస్తూ గురువారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి సారధ్యంలో నిరసన ప్రదర్శన, క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. శంషాబాద్ లోని జండా చౌరస్తా నుండి మొదలైన నిరసన ప్రదర్శన, క్యాండిల్ ర్యాలీ హనుమాన్ దేవాలయం, తుల్జా భవాని ఆలయం చౌరస్తా, సిద్ధప్ప రోడ్, బ్రాహ్మణవాడి, శంషాబాద్ అంబేద్కర్ (ఆర్టీసీ) చౌరస్తా, ఆర్బి నగర్, మధురానగర్, ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్ మీదుగా సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వరకు కొనసాగింది. ఒక చేత్తో జాతీయ పతాకాలు,కాషాయం జెండాలు.... మరో చేత్తో కొవ్వొత్తులను పట్టుకొని వేలాదిమంది నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఉగ్రవాదులు తొలిసారిగా కాశ్మీర్ లో పర్యాటకులపై కాల్పులు జరిపి ఊచకోత కోయడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. టూరిస్టులపై కాల్పులకు తెగబడ్డ టెర్రరిస్టులు మతం ఆధారంగా మారణ హెూమం సృష్టించడం పట్ల శంషాబాద్ ప్రజానీకం బగ్గుమంది. కాశ్మీర్ లో ఉగ్రవాదుల దుశ్చర్యను నిరసిస్తూ శంషాబాద్ హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన ప్రదర్శన, క్యాండిల్ ర్యాలీలో పార్టీలకు అతీతంగా వేలాదిమంది జనం పాల్గొన్నారు. టెర్రరిస్టుల ఘాతుకానికి బలైన టూరిస్టులకు ఈ సందర్భంగా ఘనంగా నివాళి అర్పించారు. మరోవైపు నిరసన ప్రదర్శన సందర్భంగా ఉగ్రవాదులు నశించాలి.... పాకిస్తాన్ ముర్దాబాద్... పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నిరసనకారులు పెద్ద ఎత్తున చేసిన నినాదాలతో శంషాబాద్ దద్దరిల్లింది. నిరసన ప్రదర్శన, క్యాండిల్ ర్యాలీ నేపథ్యంలో శంషాబాద్ వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హిందుత్వవాదుల నిరసన ప్రదర్శన, క్యాండిల్ ర్యాలీని పురస్కరించుకొని శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు ఎసిపి శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ బాలరాజు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

# పహాల్గం దుర్ఘటనలో మృతిలో అభిషేక్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో నివాళి కొవ్వొత్తుల ర్యాలీ, నివాళి



మొయినాబాద్,24(నగర నిజం):కాశ్మీర్ ప్రశాంతంగా ఉండొద్దని లక్ష్యంతోనే టెర్రరిస్టులు పర్యాటకులపై అత్యంత కీరతకంగా కాల్పులు జరిపారని పౌర సమాజంలో ఇలాంటి క్రూర చర్యలకు చోటు లేదని హిమాయత్ నగర్ భజ్ రంగ్ దళ్ కమిటీ అధ్యక్షుడు ఎం. అభిషేక్ ముదిరాజ్ స్పష్టం చేశారు. పహాల్గంలో దుర్ఘటనలో మృతి చెందిన వారికి గ్రామ బజ్ రంగ్ దళ్ కమిటీ అధ్యక్షుడు ఎం. అభిషేక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ వార్డు కార్యాలయం నుంచి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ వీర మరణం పొందిన అమరవీరులకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అభిషేక్ ముదిరాజ్ మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయక పర్యాటకులపై మతం పేరిట విచక్షణ రహితంగా కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండించారు. కాశ్మీర్ ప్రశాంతంగా ఉండొద్దని లక్ష్యంతోనే టెర్రరిస్టులు పర్యాటకులపై అత్యంత కిరాతకంగా కాల్పులు జరిపారని, పౌర సమాజంలో ఇలాంటి క్రూర చర్యలకు చోటు లేదని స్పష్టం చేశారు. మతం పేరిట ఉగ్రదాడి సిగ్గుమాలిన చర్య అని దీనిని యావత్ ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. భారత్ లో ఆర్టికల్ 370 తొలగించిన తర్వాత జమ్ము కాశ్మీర్ లో ఎంతో అభివృద్ధి జరుగుతుంది అని దాదాపు మూడు దశాబ్దాల తర్వాత అక్కడి అందమైన ప్రదేశాలను చూసేందుకు మంచి వాతావరణం ఏర్పడిందని వారి జనజీవనం సంతోషంగా సాగుతుంటే ఓర్వలేకనే పాకిస్తాన్ ఇలాంటి దుచ్చర్యాలకు దిగిందని దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశాడు. రాష్ట్రంలో కూడా కొందరు పనిగట్టుకొని మరి హిందువులపై హిందూ దేవాలయాలపై దాడులు చేస్తున్నారని ప్రభుత్వం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇలాంటి చర్యలను కట్టడి చేయకపోతే బజ్ రంగ్ దళ్ రంగంలోకి దిగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మహేందర్ యాదవ్, జిల్లా గోరక్ష ప్రముఖ కాసుల సురేష్ గౌడ్, శాంతి యువజన సంఘం అధ్యక్షుడు బుర్రకాయల నరేష్ ముదిరాజ్, బురకాయల రాజు ముదిరాజ్, రాజు ముదిరాజ్, జల్లేల రవి యాదవ్, నూనె మురళి, షాబాద్ కిషన్, పాటి శేఖర్ గౌడ్, కావాలి నవీన్, నవీన్ గౌడ్, రమేష్, జల్లెల వెంకట్, కుమ్మరి శివ, గుండు మల్లేష్, మంగలి శ్రీను, వీర స్వామి, బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాల్సిందే-త్రినేత్ర ఫౌండేషన్ అధినేత్రి మడపతి పరమేశ్వరి నందీశ్వర్

- కాశ్మీర్ లో ఉగ్రవాదుల దుశ్చర్యను నిరసిస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద క్యాండిల్ ప్రదర్శన
- ఉగ్రవాదుల దుశ్చర్యను తీవ్రంగా ఖండించిన పరమేశ్వరి నందీశ్వర్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 24(నగరనిజం ప్రతినిధి) : ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు కేంద్ర ప్రభుత్వం తగిన రీతిలో బుద్ధి చెప్పడం ఖాయమని త్రినేత్ర ఫౌండేషన్ అధినేత్రి మడపతి పరమేశ్వరి నందీశ్వర్ పేర్కొన్నారు. పెహల్గావ్ లో పర్యాటకులపై టెర్రరిస్టులు పైశాచిక త్వానికి ఒడిగట్టడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. మరోవైపు ఉగ్రవాదుల చేతిలో హతమైన అమాయక పర్యాటకుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పరమేశ్వరి నందీశ్వర్ ఆకాంక్షించారు. కాశ్మీర్ లోని పెహల్గావ్‌లో టూరిస్టులపై టెర్రరిస్టుల ఘాతుకాన్ని నిరసిస్తూ గురువారం సాయంత్రం రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. ఉగ్రవాదుల చేతిలో బలైన మృతులకు ఆమె శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మడపతి పరమేశ్వరి నందీశ్వర్.... కాశ్మీర్ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులకు చేతనైతే ఇండియన్ ఆర్మీతో పోరాడాలి గానీ ఇలా దొంగ చాటుగా అమాయక టూరిస్టులపై కాల్పులకు తెగబడటం కాదన్నారు. పాకిస్తాన్ ప్రేరేపితం తోనే ఉగ్రవాదులు పెట్రేగిపోతున్నారని ఆమె ఆరోపించారు. అమాయక టూరిస్టులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులు ఇండియన్ ఆర్మీ చేతిలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పరమేశ్వరి నందీశ్వర్ అభిప్రాయపడ్డారు. మరోవైపు ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు కేంద్ర ప్రభుత్వం తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి
- ఇబ్రహీంపట్నంలో... కొవ్వొత్తుల ర్యాలీ



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 24 ( నగరనిజం ) : ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో పర్యాటకులపై చేసిన ఉగ్రదాడికి నిరసనగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల (క్యాండిల్) ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, దేశ భద్రతను కాపాడే దిశగా ప్రతి పౌరుడు ముందుకు రావాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. దుర్మార్గపు ఉగ్రవాదులను వెంటనే పట్టుకుని, వారికి కఠినమైన శిక్షలు విధించాలని, ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని దేశ ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ క్యాండిల్ ర్యాలీలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్ కుమార్, మాజీ ఎంపీపీ కృపేశ్, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అల్వాల వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గరాములు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు జెర్కొని రాజు, విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బంటి యూత్ ఫోర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మండలంలో భూ భారతి చట్టం అవ్వగాహన సదాసును విజయవంతం చేసిన మండల ప్రజలు





మొయినాబాద్, 24 (నగర నిజం): మొయినాబాద్ మండలంలోని సురంగల్ రోడ్డులో ఉన్న స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఈ రోజు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు భూ భారతి చట్టంపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం ధరణి వ్యవస్థను రద్దు చేసి, భూమి హక్కుల రికార్డుల కోసం భూ భారతి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ఇది రైతులకు చాలా అనుకూలంగా ఉంటుంది. భూ భారతి చట్టం వల్ల భూములపై పూర్తి హక్కు, భద్రత కలుగుతుంది" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఆర్డీవో చంద్రకళ, తాసిల్దార్ గౌతమ్ కుమార్, మునిసిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్ మరియు మాజీ జెడ్పిటిసి సభ్యులు కాలే శ్రీకాంత్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మరియు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం రైతులలో చైతన్యం కలిగించేందుకు, భూ భారతి చట్టానికి సంబంధించి స్పష్టత రావడానికి మంచి వేదికగా నిలిచింది.

## ఎనుముల బాలయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబానికి అండగా ఉంటామని హామీ

- కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు -డాక్టర్ పగిడాల శ్రీనివాస్



వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 24 (ఎర్రమన్ను బాలరాజు ) పానుగల్ మండల కేంద్రంలోని బుధవారం నాడు హఠాత్తుగా మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న గురువారం నాడు పగిడాల శ్రీనివాస్ ,ఎనుముల బాలయ్య వారి పార్థివదేహానికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని కలిపించారుఈ కార్యక్రమంలో ఐమావతి బ్రహ్మయ్య మాజీ ఎంపీటీసీ పాన్ గల్ ,సురేఖ రాము యాదవ్ మాజీ సర్పంచ్ పాన్ గల్,చంద్రయ్య మాజీ వార్డు నెంబర్,తాళ్ళ సింగోటం మాజీ వార్డు మెంబర్,నిరంజన్ యాదవ్,సగనమోనిహనుమంతు,గూడెంరాముడు,చంపారీనరసింహ,తాళ్ళ కృష్ణ,తాళ్ళ తనకయ్య,మంగదొడ్డి రామ చంద్రయ్య,మంగదొడ్డి మన్యం,గెంటిల నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రంలో 2వ ర్యాంక్ సాధించిన ఇర్ఫాన్‌ను అభినందించిన

- టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గద్వాల్ నియోజకవర్గం ధరూర్ రవి



గద్వాల జిల్లా: నగర నిజం ఏప్రిల్ 24 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) తెలంగాణ రాష్ట్రంలో బుధవారం నాడు వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ కటిక దౌలత్ పాషా కుమారుడు ఇర్ఫాన్ విద్యార్థి మొదటి సంవత్సరం ఎంపీసీ 468/470 మార్కులు సాధించి ధరూర్ పేరును రాష్ట్ర స్థాయిలో నిలిపిన విద్యార్థి ఇర్ఫాన్ ను టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి మరియు సీనియర్ రిపోర్టర్ రవి కుమార్, నిరాజ్,జూనైద్,రాజు శాలువా కప్పి స్వీట్ తినిపించి అభినందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యంతో చదువుతో పాటు ఇతర రంగాలలో నైపుణ్యాన్ని కలిగి ఉండాలని, చిన్న వయసులో తమ తల్లిదండ్రుల ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివించి తమ పిల్లలు మంచి గుర్తింపు పొందాలనే సంకల్పం నిజం చేసేందుకు ప్రతి విద్యార్థి ప్రయత్నం చేయాలని, చెడు అలవాట్లకు బానిసలై చిన్న వయసులో జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రతి ఒక్కరూ ఇర్ఫాన్ వంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థిని వారి తల్లిదండ్రులను ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పాకిస్తాన్ టెర్రరిస్టులను అంతం చేయాలి... పలువురు వ్యక్తులు డిమాండ్




కూకట్పల్లి ఏప్రిల్ 24,(నిజం ప్రతినిధి) :పాకిస్తాన్ టెర్రరిస్టులను అంతం చేయాలని ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిటినీడి రామారావు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న లు డిమాండ్ చేశారు. గురువారం కూకట్పల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ ప్రధాన రహదారిపై ఉన్న వివేకానంద విగ్రహం ముందు భారతదేశం లోని జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లా పహల్గాం ప్రాంతంలో బైనారస్ పార్క్ ప్రాంతంలో భారతీయ పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరిపి అత్యంత క్రూరంగా హత్య చేయడంపై దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న సందర్భంలో కూకట్పల్లి వివేకానంద నగర్ లో కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్రీనాథ్, నర్సింహారెడ్డి, జగన్, శ్రీహరి, సంతోష్, గణేష్, మదన్, లింగస్వామి, వి ఆర్ విజయ లింగం, జితేందర్, జగదీష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ మృతులకు కాంగ్రెస్ నేతల నివాళి

- శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో నేతల ప్రదర్శన
- ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నేతలు గడ్డం శేఖర్ యాదవ్, సంజయ్ యాదవ్, తదితర కాంగ్రెస్ నేతలు







రాజేంద్రనగర్, ఏప్రిల్ 24(నగరనిజం ప్రతినిధి):కాశ్మీర్ లోని పెహల్గావ్ లో ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు కాంగ్రెస్ నేతలు శంషాబాద్ లో శ్రద్ధాంజలి ఘటించారు. క్యాండిల్ ప్రదర్శన చేపట్టిన కాంగ్రెస్ నేతలు... టూరిస్టుల మృతికి సంతాప సూచకంగా మౌనం పాటించారు. కాశ్మీర్ టెర్రరిస్టుల ఘటనను నిరసిస్తూ గురువారం సాయంత్రం రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పిల్లన గ్రోవిల సంజయ్ యాదవ్, పార్టీ సీనియర్ నేతలు మహమ్మద్ నజీర్ బాయ్, అక్రమ్ ఖాన్, పెద్దగండు శ్రీధర్, తదితర కాంగ్రెస్ నేతలు క్యాండిల్ ప్రదర్శనలో పాల్గొని కాశ్మీర్ మృతులకు సంతాపం ప్రకటించారు. పర్యటకుల మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు కాంగ్రెస్ నేతలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదులతో పాటు పాకిస్తాన్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగామాట్లాడిన కాంగ్రెస్ నేతలు గడ్డం శేఖర్ యాదవ్, సంజయ్ యాదవ్.... కాశ్మీర్ పెహల్గావ్ లో పర్యటకులపై ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా పాకిస్తాన్ ప్రేరేపితంగా భారత్ లోకి ప్రవేశించిన ఉగ్రవాదులు అమాయకులైన పర్యాటకులను బలి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ దారుణాని ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు తగిన గుణపాఠం తప్పదని గడ్డం శేఖర్ యాదవ్, సంజయ్ యాదవ్ పేర్కొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ పర్యటకులపై దాడిలో మరణించిన వారికి నివాళులర్పించి కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

- యేన్నం శ్రీనివాసరెడ్డి -జి మధుసూదన్ రెడ్డి






మహబూబ్ నగర్ జిల్లా: నగర నిజం ఏప్రిల్ 24 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు) బుధవారం నాడు పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో అమరులైన వారికి నివాళిగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని గురువారం నాడు తెలంగాణ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన కొవొత్తుల ర్యాలీలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే . యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలసి పాల్గొని మృతులకు నివాళులర్పించిన దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డిఅనంతరం ఎమ్మెల్యేలు జియంఆర్ ,శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఘటనను పిరికిపంద చర్యగా అభివర్ణించారు, ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవు" అని స్పష్టం చేశారు.ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ. ఒబెదుల్లా కొత్వాల్ గారు, మున్సిపల్ చైర్మన్ శ్రీ. ఆనంద్ గౌడ్ గారు, సీనియర్ నాయకులు, వివిధ విభాగాల కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సమస్యలు చెక్

- భూ భారతి చట్టం రైతుకు వరం
- అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





మహబూబ్ నగర్ జిల్లా నగర నిజం ఏప్రిల్ 24(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) మహబూబ్నగర్ నియోజకవర్గం గురువారం నాడు హన్వాడ మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టం రైతుకు వరం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హన్వాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో ఉన్న ధరణి వల్ల కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టింది అని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంత రైతులకు ఈ భూ భారతి చట్టం ఉపయోగపడుతుంది అని ఆయన చెప్పారు. కొనుగోలు , దానం, తనఖా, బదిలీ, భాగపంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టాదారు పుస్తకం జారీ చేస్తారని రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్ ఒకే రోజు జరిగిపోతుందని ఆయన తెలిపారు. గతంలో హక్కుల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం ఉండేది కాదని కానీ భూభారతిలో తప్పుల సవరణకు రికార్డులలో అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం మీకోసం పనిచేస్తుందని, అందుకే హన్వాడ మండలం లో 1225 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగిందని, మండలంలో లో ఓల్టేజ్ సమస్య లేకుండా రెండు సబ్ స్టేషన్ లను రెండు నెలల లోగా పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతులకు రుణమాఫీ చేశామని, ఆయన గుర్తు చేశారు. గతంలో గ్రామాల్లో ఉన్న విఆర్ఎ, వీఆర్వో వ్యవస్థ ను త్వరలో తీసుకురాబోతున్నాం అని తెలిపారు. అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ఎవరైనా పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని ఆయన సూచించారు. ఎవరైనా పేదవారి మధ్య విభేదాలు సృష్టిస్తే సహించమని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న హన్వాడ మండలం లోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు మహిళా సమైక్య ద్వారా ఒక్కరికి 50 వేల రూపాయల చెక్కు ను జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే గారు అందజేశారు. అనంతరం హన్వాడ మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిఆర్డీవో నర్సింహులు, ఆర్డీవో నవీన్, హన్వాడ మండల తహసిల్దార్ కిష్ట్యా నాయక్, ఎంపిడిఓ యశోద, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, నాయకులు కృష్ణయ్య యాదవ్, నవనీత, బుద్ధారం సుధాకర్ రెడ్డి, యాదవ రెడ్డి, లింగం నాయక్, వెంకటయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుడు గంధం చిన్న రాములు మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన మిత్ర బృందం



వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ 24(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) పానగల్ మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామానికి చెందిన గంధం చిన్న రాములు ఆకస్మికంగా మరణించిన మిత్రునికి 2005 -06 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు ఆర్థిక సాయం అందించడం జరిగింది . మహిళా సమాఖ్య భవనంలో గత కొన్ని సంవత్సరాలుగా కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న గోప్లాపూర్ గ్రామానికి చెందిన గందం చిన్న రాములు గత ఆదివారం నాడు ఉదయం గుండెపోటుకు గురై మృతి చెందాడు విషయం తెలుసుకున్న పదవ తరగతి 2005 -06 సంవత్సరం మిత్రులు అంతా కలిసి 32,000/- రూపాయలను దశదిన కర్మ సందర్భంగా గురువారం రోజు భార్య జ్యోతి, తన కూతురు కు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ మిత్ర బృందం కార్యక్రమంలో పదవ తరగతి మిత్రులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తెలంగాణ రాష్ట్ర జిల్లాలు వార్తలు

## ఉగ్రవాది దాడి హేయమైన చర్య

• ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పన్నం నరేందర్ నేత



రంగారెడ్డి జిల్లా /హయత్ నగర్ / నగర నిజం: ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పన్నం నరేందర్ నేత కాశ్మీర్‌లో పాల్గామ్ ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. పర్యాటక ప్రాంతాల్లో అలజడి సృష్టించే ఉగ్రవాద చర్యలు దేశ భద్రతకు ప్రమాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఉగ్రవాదుల దాడుల్లో ఎవరికైనా హాని జరిగినా అది అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా శాంతి భద్రతలు కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం దృఢమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో దేశ ప్రజలంతా ఏకమవాల్సిన అవసరం ఉందని పన్నం నరేందర్ పిలుపునిచ్చారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు





నగర నిజం: హైదరాబాద్: ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలను హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుచరిత అభినందించారు. హయత్‌నగర్ 1 డిపోలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యారంగంలో ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు ముందు వరుసలో ఉండడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ రీజినల్ మేనేజర్ మాధవి, డిపో మేనేజర్ విజయ్, సహాయ మేనేజర్లు సత్తయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య, మైస. నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు పి. చరణ్ తేజ్ (468), ఎ. సాయి రితిక (494), శశాంక్ (982)తో పాటు మొత్తం 15 మంది విద్యార్థులను సన్మానించారు.

## తుర్కయంజాల్ హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ







తుర్కయంజాల్ / నగరనిజం: కాశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల హిందూ పర్యాటకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు సాయంత్రం ఎంజాల్ కూడలిలో హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లాం ఉగ్రవాదులు అమాయక హిందూ పర్యాటకులపై జరిపిన అమానుష దాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన కలిగించింది. ఈ దుర్మార్గ ఘటనపై నిరసనగా, అమరులైన హిందూ బంధువులకు నివాళులర్పిస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, బీజేపీ, టీపీయూఎస్, ఏబీవీపీ, బజరంగ్ దళ్ సంస్థల కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఎంజాల్ కూడలిలో ప్రారంభమైన ర్యాలీ, హైదరాబాద్ – సాగర్ రహదారి గుండా సాగి, సమీప ప్రాంత ప్రజల దృష్టిని ఆకర్షించింది. కొవ్వొత్తులతో శాంతియుతంగా సాగిన ఈ ర్యాలీ దేశభక్తిని చాటిచెప్పేలా జరిగింది.ర్యాలీ అనంతరం నిర్వహించిన సంతాప సభలో వివిధ సంఘాల నాయకులు ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అమరులైన హిందూ పర్యాటకుల త్యాగాలను ఎన్నటికీ మరవలేమని, వారి కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎక్కలదేవి బలరాం, పున్న రమేష్, మేతరి యాదగిరి, మాజీ కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్, బచిగళ్ళ రమేష్, గుండ కృష్ణ, కొండ్రు పురుషోత్తం, నోముల కార్తీక్ తదితర నాయకులు పాల్గొన్నారు. కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున హాజరై ర్యాలీని విజయవంతం చేశారు. ఉగ్రవాదంపై చైతన్యాన్ని కలిగించేలా ఈ కార్యక్రమం ఆకట్టుకుంది.

## కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రుల్లో అకస్మాత్తుగా తనిఖీ చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని

• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.





వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 24 కొత్తకోట కేంద్రంలోని గురువారం నాడు  కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.  ఏ.ఎన్.సి రిజిస్టరు, ఈ.డి.డి, మందుల స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేశారు.  ప్రస్తుతం ఉన్న మందులు, వాటి తుది గడువు తదితర అంశాలను పరిశీలించారు.  గర్భిణుల ఏ.ఎన్.సి సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ రక్త హీనత లేకుండా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.  ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## వాసవి క్లబ్ వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ








హయత్ నగర్, ఏప్రిల్ 24 (నగర నిజం): హయత్ నగర్‌లో వాసవి క్లబ్ హయత్ నగర్, వాసవి క్లబ్ వనిత హయత్ నగర్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ, వాసవి కన్యకా పరమేశ్వర దేవాలయం వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న సభ్యులు చేతుల్లో కొవ్వొత్తులు ప్రజ్వలించి, శాంతి సందేశంతో కూడిన నినాదాలు చేశారు.ఈ సందర్భంగా హిందువులపై జరుగుతున్న దాడులను, ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ దాడుల వెనుక ఉన్న కుట్రలను సామాజికంగా ఎదుర్కోవాలంటూ ఈ నిరసన ర్యాలీ ద్వారా ప్రజలకు సందేశం ఇచ్చారు. హిందూ సమాజంలో ఐక్యత, శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.వాసవి క్లబ్ హయత్ నగర్ అధ్యక్షుడు వనమా యాదగిరి మాట్లాడుతూ, "సంఘంలో శాంతి స్థాపనకు ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంది. మతసామరస్యం, మానవతా విలువలపై ఆధారపడిన సమాజమే నూతన భవిష్యత్‌కు బీజం వేస్తుంది," అని అన్నారు.కార్యక్రమంలో వాసవి క్లబ్ హయత్ నగర్ కార్యదర్శి బెలిదే లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ వనిత హయత్ నగర్ అధ్యక్షురాలు వనమా పద్మ, ట్రెజరర్  పసునూరి అంజని, క్లబ్‌ల కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 150 మంది సభ్యులు ర్యాలీలో పాల్గొని, కొవ్వొత్తుల వెలుగుతో శాంతి సందేశాన్ని ప్రసారం చేశారు.వాసవి క్లబ్ హయత్ నగర్ (4107), వాసవి క్లబ్ వనిత హయత్ నగర్ (4108) ు రీజియన్ 2, డిస్ట్రిక్ట్ వి102ఏకు చెందిన ఈ క్లబ్‌లు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేష పాత్ర పోషిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. తమ కార్యకలాపాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని

• బ్యాంకర్లు ఇతర అధికారులతో సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య



వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ 24(ప్రతినిధి ఎర్రమను బాలరాజు)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని వంద శాతం పూర్తి  చేసే విధంగా బ్యాంకర్లు, సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య సూచించారు.  రాజీవ్ యువ వికాసం పథకం విజయవంతం చేసేందుకు గురువారం నాడు  ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లతో ప్రత్యేక సంప్రదింపుల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.  ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు.  ఈ పథకం కింద రూ. 50 వేల నుండి నాలుగు లక్షల వరకు సబ్సిడీ రుణాలు అందించి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించనుందన్నారు.  ఈ పథకంలో 70 నుండి 100 శాతం వరకు ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందని మిగిలిన మొత్తం మాత్రమే బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వనపర్తి జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2495 యూనిట్లు మంజూరు కాగా 6085 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.  ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 1328 యూనిట్లు మంజూరు కాగా 2677 దరఖాస్తులు నమోదు అయినట్లు తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 445 యూనిట్లు మంజూరు కాగా 2130 దరఖాస్తులు, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 29 యూనిట్లు మంజూరు కాగా 64 దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా నమోదు అయినట్లు తెలియజేశారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా ఇవ్వాల్సిన సబ్సిడీ నిధులు కేటాయించినందున రాజీవ్ యువ వికాసం విజయవంతం చేసి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న పి.డి. డిఆర్డీఓ ఉమాదేవి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటినీ, లబ్ధిదారుల ఎంపిక మే, 21 లోగా పూర్తి కావాలని అన్నారు. మండల స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని దరఖాస్తుదారుల  దరఖాస్తులు పరిశీలన డెస్క్ స్క్రీన్ పూర్తి చేసి అర్హుల  జాబితాను రూపొందించాల్సి ఉందన్నారు.  మండలంలోని బ్యాంక్ సర్వీస్ బ్రాంచిల ద్వారా యూనిట్లు గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని బ్యాంక్ కాన్సెంట్ ఇస్తేనే లబ్ధిదారులకు  యూనిట్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు.  అందుకే బ్యాంకర్లు, కార్పొరేషన్లు సమన్వయంతో పనిచేసి రాజీవ్ యువ వికాసం పథకాన్ని వంద శాతం విజయవంతం చేయాలని కోరారు.  జిల్లాకు కొత్తగా వచ్చిన లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, అసిస్టెంట్ ఎల్డియం సాయి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, ఇతర అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.



## మతోన్మాదం నశించాలి మానవత్వం పరిమలించాలి




హయత్‌నగర్, ఏప్రిల్ 24 (నగర నిజం): సిపిఐ  జమ్మూకాశ్మీర్ పహాల్గాన్ లో టూరిస్ట్ లపై తీవ్రవాదుల దాడిలో మరణించిన వారికి సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి ఆధ్వర్యంలో రావినారాయణ రెడ్డి కాలనీ లో కోవొత్తుల ర్యాలీ తో అశృనివాళి అర్పించిన సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారీ, ముత్యాల యాదిరెడ్డి పబ్బతి లక్ష్మణ్ లు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మతం పేరు తో దాడులు చేయటం చాలా బాధకరం ప్రజాస్వామ్య భారత దేశం లో అన్నిమతాల ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారు, ఇది సహించలేని పాకిస్తాన్, బాంగ్లాదేశ్, చైనా లాంటి దేశాల  తీవ్రవాదులు భరత్ పైన దాడులు చేస్తే భారతీయులు సహించేదిలేదన్నారు, దేశ రక్షణకోసం బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి, అవసరం మేరకు ఆర్మీ నియామకాలు జరుపలన్నారు, మరణించిన వారికి సిపిఐ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నమన్నారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు ఏఐఎస్ఎఫ్, ఏఐ వైఎఫ్  నాయకులు  కేతరాజు నర్సింహా నవనీత, అరుణ, పుల్లయ్య, యాదగిరి మధు, వెంకటేష్, వినోద్,శ్రావణి వినోద్, గణేష్,కార్తీక్, శేఖర్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# ముష్కరుల దాడి పిరికిపంద చర్య

## -పీఏసీఎస్ ఛైర్మన్ భరత్ కుమార్-



బాటసింగారం / నగర నిజం: కశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు బాటసింగారం రైతు సేవా సహకార సంఘం ఛైర్మన్ చేగూరి భరత్ కుమార్. శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీయాలని చూస్తున్న పాకిస్థాన్ ప్రేరేపిత ముష్కరులు రాక్షసకాండకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయకులపై దాడులు చేసే వారు మానవత్వం లేని నీచులని, వారిని సమూలంగా అణచివేయాలన్నది సమాజపు ఆకాంక్షగా పేర్కొన్నారు. ఈ సంఘటన భారతీయుల మనసులను కలచివేసిందని, ముష్కరులకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే దశల నిర్ణయాలకు దేశం మొత్తం మద్దతుగా నిలవాలని సూచించారు. దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తీవ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిపట్ల సానుభూతి వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలన్నారు. ముష్కరుల బెదిరింపులకు భయపడకుండా దేశం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# పహల్గాం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

- **ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం**
- **నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 24 ( నగరనిజం ) : పహల్గాం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.... జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దాడిని దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. జమ్ము కాశ్మీర్ లోని పహాల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్లిన 27 మంది పర్యాటకులను విచక్షణ రహితంగా దాడి చేసి తుపాకులతో కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని పేర్కొన్నారు. పరస్పర సహకారం సహనంతో ప్రపంచ అభివృద్ధి జరుగుతుందే తప్ప ప్రజల ఆచారాలు సాంప్రదాయాలు ఆహార అలవాట్లపై ద్వేషం పెంచుకోవడం వల్ల ఒనగూరేది ఏమీ లేదని తెలిపారు. పర్యాటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజానీకం నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఆర్మీలో రెండు లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి దేశ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి, ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

- **పహల్గాం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి**
- **ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం**
- **పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రోహిణి బ్రహ్మానంద రెడ్డి**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 24 ( నగరనిజం ) : పహల్గాం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తొండాపు రోహిణి బ్రహ్మానంద రెడ్డి డిమాండ్ చేశారు. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం అని అన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ.... జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దాడిని దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని వారు డిమాండ్ చేశారు. జమ్ము కాశ్మీర్ లోని పహాల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్లిన 27 మంది పర్యాటకులను విచక్షణ రహితంగా దాడి చేసి తుపాకులతో కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని పేర్కొన్నారు. పరస్పర సహకారం సహనంతో ప్రపంచ అభివృద్ధి జరుగుతుందే తప్ప ప్రజల ఆచారాలు సాంప్రదాయాలు ఆహార అలవాట్లపై ద్వేషం పెంచుకోవడం వల్ల ఒనగూరేది ఏమీ లేదని తెలిపారు. పర్యాటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజానీకం నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఆర్మీలో రెండు లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి దేశ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి, ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

NN NEWS
నగర నిజం

NN NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE